శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## అందుబాటులోలేని వ్యవసాయాధికారి

### అగ్రహిస్తున్న అన్నదాతలు



**ఇందుకూరుపేట నవంబర్ 18 ప్రభాతవార్త** ప్రభుత్వం మొదటి కారు సాగుకు ముందుగానే నీరు విడుదల చేసింది. రైతులందరు ఆనందం తో వ్యవసాయం పనులు ప్రారంభించా రు. ఈ సమయంలో రైతులకు పలు సూచనలు ఇవ్వాల్సిన మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అందుబాటులో ఉండడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకూరుపేట మండలంలో ముందు వ్యవసాయానికి పెద్ద పీట వేస్తారు. ఈ మండలం మొత్తంలో వేల ఏకరాలు మొదటకారుకు సిద్ధమౌతున్నారు.కనీసం గ్రీవెన్స్‌డేలో కూడా వ్యవసాయాధికారి రఘునాదరెడ్డి కనబడడంలేదని రైతులు తెలిపారు. ఇక వ్యవసాయ కార్యాలయానికి వెళితే అక్కడ ఖాళీ కుర్చిలు దర్శన మిచ్చాయి. వ్యవసాయ కార్యాలయంలో ఉన్న సిబ్బందిని ఎఒ ఎక్కడన్నారని ప్రశ్నిస్తే పొంతనలేని సమాదాలు చెబుతున్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకర్గంలో పంటలు బాగా పండాలని రైతులందరు ఆనందంగా ఉండాలని పలు సభలలో చెబుతున్నారు.అయితే దానికి విరుద్దంగా వ్యవసాయాధికారి వ్యవహారిస్తున్నారంటు మండలంలోని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ ఉన్నతాధికారులు స్పందించి మండల వ్యవసాయాధికారి అందుబాటులో ఉండే విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

## హామీల అమలకు బడ్జెట్ కేటాయించని కూటమి ప్రభుత్వం



**నెల్లూరు, నవంబరు18 ప్రభాతవార్త-విద్య** ఎన్నిక ల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలకు కూటమి ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వకుండా మోసగించిందని తూర్పురాలయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన శాసన మండలి ఆవరణలో మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎని న్కల హామీల అమలకు ఎటువంటి బడ్జెట్‌ను కేటాయించకపోవటం విచారకరమన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఓపిఎస్‌ను రద్దుచేస్తామని, ఉద్యోగులకు మంచి పిఆర్‌సి ఇస్తామని కూటమి హామీఇచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగస్తులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు ఇస్తామని నమ్మబలికిందని, అయితే 5వ తేదీ వచ్చినా ఉద్యోగస్తులకు జీతాలు పడటి పరిస్థితి వచ్చిందన్నారు. వెంటనే ఉద్యోగులకు ఐఆర్ మంజూరు చేయ్యాలని డిమాండ్ చేశారు. కోవిడ్‌లో కూడా ఉద్యోగులకు తమ వైకాపా ప్రభుత్వం పూర్తి జీతాలు ఇచ్చిందని గుర్తుచేశారు. లోకేష్ పాదయాత్రలో 20లక్షల ఉద్యోగాల కల్పిన చేస్తామని, ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ బృతి రూ.3వేలు ఇస్తామని ప్రకటించారని, అయితే బడ్జెట్‌లో ఆ ఉసే లేదన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడాలని అనుకున్న వారిని అరణదొక్కే విధంగా చర్యలు ఉన్నాయన్నారు. గతంలో చంద్రబాబు మిగిల్చిన ఫీజు బకాయిలు 1850 కోట్ల రూపాయాలను తమ అధినేత జనగ్ అధికారంలోకి వచ్చిన వెంటనేచెల్లించటం జరిగిదన్నారు. ప్రస్తుతం రూ.2వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే వాటిని చెల్లించే ఆలోచనకూడా కూటమి ప్రభుత్వం చేయటం లేదని ధ్వజమోత్తారు.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు



**కోవూరు, నవంబం18ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు సోమవారం తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు కుమార్తె నీలిమా, అల్లుడు శ్రీనివాస్‌తో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొంది అనంతరం మండపంలో రుత్వికుల చేత వేదాశీర్వాదాలు అందుకుని శ్రీవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను చూసేందుకు ఆ ప్రాంగణంలో భక్తులు ఎగబడ్డారు.

## 15 మంది జిల్లా అధికారులకు మెమోలు



**నెల్లూరు అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సకాలంలో విధులకు హాజరుకావడంపై జెసి కార్తీక్ అసంతృప్తి వేక్తం చేసారు. విధులకు హాజరుకాని 15 మంది జిల్లా అధికారులకు మెమోలు జారీ చేస్తూ జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 10:30 దాటిన విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా విధులకు హాజరు కావడంపై నిర్ణయం తీసుకున్నారు.

## 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు ఓపిఎస్ అమలు చేయాలి



**నెల్లూరు,నవంబరు18 ప్రభాతవార్త-విద్య** 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు ఓపిఎస్‌ను అమలు చేయ్యాలని తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం శాసనమండలిలో ఆయన మాట్లాడారు. మన రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానం 2004 సెప్టెంబరు 1న అమలులోకి వచ్చిందన్నారు. ఈ నోటిఫికేషం వెలువడక ముందు ఉన్న ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయ్యాల్సి ఉంటుందన్నారు. ఇదే విధానాన్ని దేశంలోని అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. అయితే 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నొటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాల్లో చేరిన 2003 డిఎస్సీ ఉద్యోగులకు మాత్రం సిపిఎస్ అములు అవుతుందన్నారు. దీంతో సుమారు 11వేలమంది ఉద్యోగులు నష్టపోవాల్సిన పరిస్దితి నెలకొందని వెంటనే వారికి ఓపిఎస్ అములు చేయ్యాలని కోరారు.

## బోర్డు మీటింగ్‌లో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు నవంబర్ 18 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా సోమవారం తిరుమల తిరుపతి దేవస్దానం పాలక వర్గం మొట్టమొదటి సమావేశం టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు అద్యక్షతన అన్నమయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో కోవూరు శాసనసభ్యురాలు,టిటిడి పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా తిరుమల,తిరుపతి దేవస్దానంకు సంబందించి చేపటనున్న పలు సంస్కరణలపై చర్చించారు.భక్తుల సౌకర్యాలపై కూడా ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు.

## పరిష్కార వేదికకు అధికారులు డుమ్మా..

### ఖాళీగా దర్శినమిచ్చిన కుర్చీలు



**కోవూరు, నవంబం18ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ మండల స్థాయిలోనే ప్రజలకు సంబంధించిన ఆయా సమస్యలను పరిష్కరించాలని ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఇదివరకే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే మండల స్థాయి అధికారులు మాత్రం దీనికి సంబంధించి ఆశించిన మేర స్పందన లేకపోవడం గమనార్హం. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రధాన శాఖలకు సంబంధించిన అధికారులే డుమ్మా కొట్టడం గమనార్హం. దీంతో సోమవారం ఉదయం ఈ పరిష్కార వేదికలో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. వారానికి ఒక పర్యాయం నిర్వహించే ఈ పరిష్కార వేదికకు మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి .. అయితేనే ప్రజలు ఇచ్చిన సమస్యలకు కాస్తంత పరిష్కారం దొరికే అవకాశం ఉంది, అయితే సోమవారం నిర్వహించిన ఈ పరిష్కార వేదికకు తహసీల్దార్, ఎంపీడీవో, గృహ నిర్మాణ శాఖ ఏఈ, వ్యవసాయ శాఖ ఏవో, ఏపీఎం, ఆర్అండ్‌బీ అధికారులు మాత్రమే హాజరయ్యారు తప్ప మిగిలిన పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఎక్సైజ్, పోలీస్, ఐసీడీఎస్, మండల విద్యాశాఖ అధికారులు గైర్హాజరు కావడం గమనార్హం.

## ప్రజా వేదికకు 7అర్జీలు



**విడవలూరు, నవంబర్ 18, ప్రభాత వార్త** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదిక స్పందన కార్యక్రమానికి మండల ప్రజలు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వివిధ సమస్యలపై విన్నతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, ఇళ్ల స్థలాలు సంబంధించి 7 అర్జీలు వచ్చినవి వాటిని పరిశీలన చేసి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సాయి చందు, మండల సర్వేయర్ మస్తాన్ భాష, రీ సర్వే డిటి సలాం, ఆర్ ఐ, వీఆర్వోలు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్18, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం 5618 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 70.34టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 550, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరద కాలువకు3000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.531మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## అధునాతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థకు ప్రణాళికలు సిద్ధం చేయండి : కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 18,ప్రభాతవార్త:** నెల్లూరు నగరవ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణ చర్యలలో భాగంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నగరంలోని ఏడు కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ లను ఏర్పాటు చేసే ట్రాఫిక్ క్రమబద్దీకరణకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామనికమిషనర్ సూర్యతేజ తెలిపారు.ఈ మేరకు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంబర్ విభాగంలో ఇంజనీరింగ్,టౌన్ల ప్లానింగ్ అధికారులు,మాట్రిక్స్,ఎస్.పి.టి నోట్వెర్క్ కంసెనీ ప్రతినిధులతో సోమవారం జిల్లా ఎస్పి కృష్ణ కాంత్ గారితో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటలిజెంట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు మొదటి దశలో భాగంగా ఏసీ కురగాయల మార్కెట్ కూడలి,కె.వి ఆర్ పెట్రోల్ స్టేషన్ కూడలి,కనకమహాల్ కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్ లను ఏర్పాటు చేసి పరీక్షించనున్నామని తెలిపారు.రెండవ దశలో భాగంగా డీపీఓ సెంటర్,హరనాధపురం కూడలి,రామలింగాపురం కూడలి,వి ఆర్ కళాశాల కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ప్రాజెక్టును చేపట్టిన ఎస్ పి టి నెట్వర్క్ సంస్థ తో రెండు సంవత్సరాల నిర్వహణ ఒప్పందం మేరకు 1.39 కోట్ల రూపాయలతో ప్రాజెక్టు మొత్తాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం విత్ పొల్యూషన్ మానిటరింగ్ కంట్రోలర్ ప్రాజెక్టులో భాగంగా సెంట్రలైజ్డ్ సిస్టం కంట్రోల్,గ్రీన్ చానెల్,కేబుల్ ఫ్రీ డ్రైవ్,బై వైర్,సెల్ఫ్ అడాప్టింగ్ కంట్రోల్,మల్టీ పీరియడ్ కంట్రోల్ వంటి వివిధ అత్యాధునిక అంశాలను జోడించి ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలియజేశారు.అతి తక్కువ విద్యుత్ వాడకంతో పాటు నిర్వహణ ఖర్చు అతి తక్కువలో ఉండటం ప్రత్యేకంగా గుర్తించామని,వాటితో పాటు వాటర్ ప్రూఫ్,డస్ట్ ప్రూఫ్ వంటి క్వాలిటీ అంశాలతో అధునాతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి ట్రాఫిక్ క్రమబద్దీకరణకు అవసరమైన చర్యలను ప్రతిష్టంగా తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు.ఇంటలిజెంట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన అన్ని ప్రణాళికలను పూర్తి చేసి అమలు దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ సందర్బంగా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ జనాభా పెరుగుదలకు అనుగుణంగా సుమారు రెండు నెలలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పునరుద్దరిస్తామని,రాబోయే రోజుల్లో ట్రాఫిక్ నియమనిబంధనలను పాటించని వారికి వీటి ద్వారా నే అపరాధ రుసుములు కూడా విదంచిడం జరుగుతందని తెలిపారు.



## అర్జీల పరిష్కారంలో అత్యున్నత ప్రమాణాలను పాటించాలి

**నెల్లూరు అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంలో అత్యున్నత ప్రమాణాలను పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నదని, ఇకపై మండల, మున్సిపల్ కేంద్రాల్లో సైతం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు వారికి చేరువలోని మండల కార్యాలయాల్లో అర్జీలు ఇవ్వవచ్చునన్నారు. పరిపాలనను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రజల అవసరాలకనుగుణంగా ప్రభుత్వం ప్రతిస్పందిస్తుందని, ఆ విధమైన ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. అదేవిధంగా అధికారులందరూ ప్రజా సమస్యల పరిష్కారంలో అత్యున్నత ప్రమాణాలను పాటించాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే అర్జీల నాణ్యమైన పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 195 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఉదయభాస్కర్, జడ్పీ ఇంచార్జి సీఈవో మోహన్ రావు, జిల్లా



పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డి.ఆర్.డి.ఏ పిడి నాగరాజ కుమారి, డ్వామా పిడి గంగా భవాని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్‌కు తెలియజేయండి : కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 18, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాల పై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని,వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ -17,అకౌంట్స్ -2,టౌన్ ప్లానింగ్ -12 ఇతర విభాగాలు -3,మొత్తం 34 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు.అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 9494018118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 అండ్ 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు.అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. **వివిధ మధ్యమాల** ద్వారా కంట్రోల్ సెంటర్ కు గత వారంలో 75 ఫిర్యాదులను అందుకున్నామని వాటిలో 60 సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించామని కమిషనర్ వివరించారు.హౌసింగ్ విభాగం ద్వారా లబ్దిదారులకు గృహాల కేటాయింపులో తలెత్తుతున్న వివిధ రకాల సమస్యలను సమావేశంలో చర్చించారు.అనర్హులుగా ఉన్న లబ్దిదారులక సంబంధించిన ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వేగవంతంగా మంజూరు చేయాలని కమిషనర్ ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కాలనీలో గృహాల కేటాయింపు జరిగేలా అధికారులు



చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అదనపు కమిషనర్ నందన్,నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య,సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్,మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు,సూపరెంటెండెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇప్పటికీ వైసిపి ప్రభుత్వంలా ప్రవర్తించడం తగదు

### అధికారులకు హెచ్చరికలు చేసిన మాలేపాటి



**కావలి, నవంబర్18 ప్రభాతవార్త** తెలుగదేశంపార్టి కూటమిప్రభుత్వం అధికారంలోకివచ్చి ఆరునెలలు కావస్తున్నా ఇప్పటికీ వైసిపిప్రభుత్వంలా అధికారులు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని టిడిపిరాష్ట్ర ఉపాద్యక్షులు, కావలినియోజకవర్గ టిడిపిమాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరికలు చేశారు. సోమవారం దగదర్తి మండలప్రజాపరిషత్ గ్రీవెన్స్‌డేలో పాల్గొన్న ప్రజలసమస్యలపై మాలేపాటి అధికారులను నిలదీశారు. ప్రజలనమ్మకాన్ని వొమ్ముచేయొద్దన్నారు. ఇది తెలుగుదేశం ప్రభుత్వమా లేక వైసిపి ప్రభుత్వమా చెప్పండంటూ మాలేపాటి అధికారులను ప్రశ్నించారు. తెలుగుదేశంపార్టి గెలుపుకు సహకరించిన ఫీల్డ్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పెంచలయ్యను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని అధికారులను నిలదీశారు. కోర్టుఆర్డర్‌లో పదమూడు మంది ఉంటే ఒక్క పెంచలయ్యను మాత్రమే ఎందుకు తొలగించారన్నారు. వైసిపిప్రభుత్వం



ఇంటికెళ్లిందని ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగుతుందన్న విషయం అధికారులు తెలుసుకోవాలని తెలిపారు. ఇరిగేషన్‌బోర్డు మాజీడైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు, మాలేపాటి సుబ్బానాయుడులు గ్రీవెన్స్‌డేకు వచ్చినవారందరిని పేరుపేరునా పలకరించారు. తెలుగుదేశంపాలనలో అర్హులకు అన్యాయంజరిగితే చూస్తూఊరు కునేది లేదని అధికారులను హెచ్చరించారు.

## విద్యార్థిపై ఉపాధ్యాయుల దాష్టికం

### టీచర్లు పాటలు పాడుతుంటే వైర్‌పీకినాడని కాళ్లతో తన్ని టిసి ఇచ్చిపంపిన వైనం

### బాదితులో పోలీసులకు పిర్యాదు

### పైఅధికారుల దృష్టికి దీసుకెళ్తానన్న డిప్యూటీ డిఇఓ



**కలిగిరి, నవంబర్18, ప్రభాతవార్త;** తాము స్టేజీపై పాటలు పాడుతుంటే ఓ విద్యార్థి మైక్ వైర్ తీసివేసినాడనే కోపంతో ఆ విద్యార్థిని ఓ ఉపాధ్యాయుడు కాళ్లచేతులతో కొట్టి టిసి ఇచ్చిపంపిన వైనం మండల కేంద్రమైన కలిగిరి జడ్పీ హైస్కూల్లో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఉదంతం విద్యాదుల తల్లిదండ్రులు పోలీసులకు పిర్యాదు చేయడంతో బయటకు వచ్చింది. బాదితులు తెలిపిన వివరాల మేరకు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం కలిగిరి జడ్పీ హైస్కూల్లో చేవూరి అభిషేక్ అనేవిద్యార్థి 10వ తరగతి చదువుతున్నాడు. నవంబర్ 14నమాజీ భారత ప్రదాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్బంగా విద్యార్థుల దినోత్సవం జరుపుకున్నారు. అందరిలాగే కలిగిరి జడ్పీ హైస్కూల్లోకూడా జరుపుకున్నారు. ఈసందర్బంగా పాఠశాలలో విద్యార్థులచేత నృత్యప్రదర్శన, పాటలపోటీలు నిర్వహించారు. అయితే కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులను కిందకు దించేసి వారే పాటల ప్రదర్శన చేయసాగారు. దీనితో అభిషేక్ అనేవిద్యార్థి తమను పాడనీయలేదని సౌండ్ బాక్సులవైర్ తొలగించారు. దీనితో కోపోద్రికులైన ఓ ఉపాధ్యాయుడు ఆవిద్యార్థిని పట్టుకొని చితక బాదాడు. అంతటితో ఆగక కులంపేరుతో దూషించి కాలితో తన్నిచేతిని తిప్పడంతో విద్యార్థి చేయి వాసి పోయింది. అయినా కోపం చల్లారని ఆఉపాధ్యాయుడు ప్రదానోపాధ్యాయులవద్దకు వెళ్లి ఆవిద్యార్థికి టిసి ఇచ్చిపంపారు. ఆప్రదానోపాధ్యాయులుకూడా తానేమీ తక్కువా అన్నట్లు ఈ విద్యార్థి పైచదువులకు అనర్హుడు అంటూ సర్టిపికేట్లో ట్యాగ్ తగిలించి విద్యార్థి చేతిలో పెట్టారు. మరొక ఉపాధ్యాయుడు ఆవిద్యార్థిని బలవంతంగా రిజిష్టర్లో సంతకం పెట్టించి బయటకు పంపారు. దీనితో ఆపాఠశాల ఉపాధ్యాయులు కోపం కొంత వరకు చల్లారిందిఅయినా విషయం బయటకు చెబితే తరువాత జరిగే పరిణామాలు వేరుగా ఉంటాయంటూ బెదిరించి ఇంటికి పంపారు..ఇదంతా తెలియని విద్యార్థి తల్లిదండ్రులు కూలిపనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి రాగా బడికి పోయిన కొడుకు మంచంలో రోదిస్తున్నాడు. విషయం అడిగినా భయపడుతున్నాడు. ఏమి జరిగిందని తోటి విద్యార్థులను అడగడంతో జరిగనదంతా విద్యార్థి తల్లిదండ్రులకు తెలియ జేశారు. మరుసటి రోజు (శుక్రవారం) శలవు దినం కావడంతో శనివారం విద్యార్థి తల్లిదండ్రులు బిడ్డను వెంటబెట్టుకొని స్కూలుకు వెళ్లి ప్రదానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగినదేదో జరిగిపోయింది. తనబిడ్డను క్షమించి పాఠశాలలో చేర్చుకోవాలని ప్రదేయపడినా కనికరించకపోగా దండించిన ఉపాధ్యాయులవద్దకు వెళ్లి క్షమాపణ అడగండని పంపించి వేశారు. అయినా కొట్టిన ఉపాధ్యాయుని వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నా ఇలాంటి బడ్డలను ఎలాకంటారు అంటూ బయటకు పంపారని విద్యార్థి తల్లిదండ్రులు చేవూరి శాంతి,ఆనంద్ వాపోయారు. దీనితో చేసేదిలేక పోలీసులను ఆశ్రయించామన్నారు.అధికారులైనా కలుగజేసుకొని తమ బిడ్డ బంగారు భవిష్యత్ నాశనం చేయవద్దంటూ అదికారులను వేడుకున్నారు. డిప్యూటీ డిఇఓ విచారణ;కలిగిరి జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థి చేవూరి అభిషేక్‌పై ఉపాధ్యాయులు జరిపిన దాష్టికంపై విద్యాశాఖ డిప్యూటీ డిఇఓ అటు విద్యార్థుల తల్లిదండ్రులతోనూ ఉపాధ్యాయులతోనూ విడివిడిగా విచారణ జరిపామన్నారు. ఈసందర్బంగా డిప్యూటీ డిఇఓ రఘురామయ్య విలేఖరులతో మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమన్నారు. జిల్లా విద్యాశాఖాదికారి ఆదేశాలతో కలిగిరికి వచ్చి ఇరువర్గాలను విచారించడం జరిగిందన్నారు. జరిగిన సంఘటన బాదితులనుండి లిఖిత పూర్వకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ జరిగిన విషయాలపై జిల్లా అధికారులకు నివేదికలు అందజేయడం జరుగుతుందని, టిసి ఇచ్చిన విద్యార్థికి న్యాయం జరిగేవిదంగా ఆవిద్యార్థిని మరలా పాఠశాలలో చేర్చి తరగతులకు హాజరయ్యే విదంగా చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.



## వీధివిక్రయదారుల అభివృద్ధికి పెద్దపీటవేస్తా..!

**కావలి, నవంబర్18 ప్రభాతవార్త :** వీధివిక్రయదారులకు కేంద్రపథకాలైన స్వనిధిభి, స్వాభిమానంభి నిధులతో అభివృద్ధిచేస్తామని మెప్మాఎపియం భారతితెలిపారు. కావలిమున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలో ఆమెపాల్గొని మాట్లాడారు. నవంబర్ 18వతేదీనుంచి డిసెంబర్ 2వతేదీవరకు ఫక్వాడక్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆమెతెలిపారు. ప్రధానమంత్రి ఆత్మనిర్భయనిధిబ్యాంకులో డిస్బర్స్మెంట్ లోన్ ఇప్పించి వీధివిక్రయదారుల అకౌంట్ డిజిటల్ (ఫోన్ పే, గూగుల్ పే, భారత్ పే మొదలైనవి) వాటిలో చేరి ఆర్థికంగా అభివృద్ధిచేయుట లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వారియొక్క ఆర్థికమైన వివరాలసేకరణ స్వనిధిభి సంవృద్ధిస్కీంనందు 8రకాల స్కీములోన్ల ప్రతివిక్రయదారు చేరాలన్నారు. ఈ పథకాలు మాతృవందనస్కీం, జననిసురక్షయోజన, ప్రధానమంత్రిశ్రమయోగి మంధన్‌యోజన, వన్‌నేషన్ వన్‌రేషన్‌కార్డ్, ప్రధానమంత్రి జన్‌ధన్‌యోజన, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతిభీమాయోజన, ప్రధానమంత్రి సురక్షాభీమాయోజన ద్వారా ప్రయోజనాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ అధికారి సౌజన్య, కార్మికశాఖఅధికారి రమేష్‌నాయుడు, ఐసిడియస్ సూపర్‌వైజర్ సుహాసిని, మెప్మాసిబ్బంది కిరణ్‌కుమార్, రీనాఎలిజిబెత్, లక్ష్మిప్రసన్న, శైలా, సునీత, వీధివిక్రయలబ్దిదారులు పాల్గొన్నారు.



## ఆర్టీసిబస్సుల్లో ప్రయాణించండి...బహుమతులు పొందండి

**కావలి, నవంబర్18 ప్రభాతవార్త :** సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్టీసిబస్సుల్లో ప్రయాణించి బహుమతులుపొందాలని కావలి ఆర్టీసిడిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి ఆర్టీసిబస్‌స్టాండ్‌లో సోమవారం కొండాపురం, లింగసముద్రం, అల్లూరు రూట్లలో ప్రయాణించినవారి టిక్కెట్లను లక్కీడిప్‌ద్వారాతీసి విలువైనచీరలను బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కావలి పట్టణంలోని డాక్టర్ మంచిగంటి రామస్వామి సూపర్‌స్పెషాలిటి వైద్యశాల ప్రముఖ ఆర్థోనిపుణులు డాక్టర్ మంచిగంటి రామస్వామి సౌజన్యంతో ఆర్టీసిలో ప్రయాణించినవారికి లక్కీడిప్‌ద్వారా బహుమతులు అందచేస్తున్నామన్నారు. అక్రమవాహనాలు, పరిమితికిమించి ద్విచక్రవాహనాలపై ప్రయాణించడంవలన తరచూ రోడ్డుప్రమాదాలు జరిగి ప్రాణాలు, అవయవాలు కోల్పోతున్నారన్నారు. అభివృద్ధిచెందిన దేశాలలో సైతం సామూహిక ప్రయాణసాధనాలైన బస్సు, రైలుప్రయాణాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారన్నారు. అత్యవసరమైతేనే వ్యక్తిగతవాహనాలు ఉపయోగిస్తున్నారన్నారు. ఆర్టీసిబస్సులను ప్రజలు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ యం.కల్పన లక్కీడిప్ విజేతలను అభినందించారు. ప్రతినెలా బహుమతులు అందచేస్తున్న డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మంచిగంటి రామస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరిండెంట్ యం.రామకృష్ణ, బస్‌స్టేషన్ ఇన్‌చార్జి యం.రమేష్‌బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమహాస్టల్ శిథిలావస్థలో ఉన్నాయి...వెంటనే వాటిని కాపాడాలి

**కావలి, నవంబర్18 ప్రభాతవార్త :** సక్షేమహాస్టళ్లు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే కాపాడాలని దళితసంఘర్షణసమితి జిల్లాఅధ్యక్షుడు యస్.మల్లి డిమాండ్‌చేశారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా నిరసనలు తెలిపారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రంఅందచేశారు. ఈ సందర్భంగా యస్.మల్లి మాట్లాడారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో సాంఘీకసంక్షేమహాస్టళ్లు 150దాకా ఉన్నాయన్నారు. వాటిలో 12వేలమంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. గిరిజన సంక్షేమ హాస్టళ్ల 25దాకా ఉంటే వాటిని 12వరకు కుదించారన్నారు. గ్రామీణప్రాంతాల్లో అల్లూరు, విడవలూరు, కొడవలూరు, దగదర్తి, జలదంకి, కలిగిరిలో ఉన్నటువంటి బాలికల హాస్టళ్లు ఎత్తివేశారన్నారు. దీంతో బాలికల అక్షరాస్యత రోజురోజుకు క్షీణించిపోతుందన్నారు. సంక్షేమహాస్టళ్లను దాదాపుగా 3వవంతు ఎత్తివేశారన్నారు. బడుగువర్గాల బాలికల, బాలురహాస్టళ్లను ఎత్తివేయడంవలన పిల్లలు ఉపాధిపనులకు వెళుతున్నారన్నారు. విద్యకు గండిపడుతుందన్నారు. దాదాపు రెండుసంవత్సరాలనుండి కాస్మొటెక్ చార్జీలు ఇవ్వడంలేదన్నారు. దుప్పట్లు, నోటుపుస్తకాలు, పలుసౌకర్యాలు కల్పించకపోవడంతో పట్టణప్రాంతాలైన ఫ్లెక్సీలు చించుకుని విద్యార్థులు కప్పుకుంటున్నారన్నారు. ఫ్యాన్లు, కిటికీలు లేవన్నారు. దోమలను నివారించడానికి మెష్‌లుకూడా లేవన్నారు. ఈ విధంగా హాస్టళ్ల క్షీణించడంవలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవలం ఉద్యోగస్తుల పిల్లలు మాత్రమే చదువుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షేమహాస్టళ్లపై దృష్టిపెట్టి సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి జనార్ధన్, రత్నాకర్, యేసుపోగు విజయకుమార్, జరుగుమల్లి విజయరత్నం, తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి

**కోవూరు, నవంబం18ప్రభాతవార్త :** విద్యాశాఖకు సంబంధించిన ప్రస్తుతం విద్యార్థులకు అపార్ కార్డులు ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు సంబంధించి ఆధార్ కార్డులో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరి చేసుకునే అవకాశం మండల అధికారులు కల్పించారని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఎంఈవో రహీమ్ అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ అపార్ కార్డు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డలకు సంబంధించి ఆధార్‌లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ఈ కేంద్రంలో పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి, గీతామాధురిలు ఉన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాల్లో వ్యాసరచన పోటీలు

**కోవూరు, నవంబం18ప్రభాతవార్త :** కోవూరులో ఉన్న పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో సోమవారం జూనియర్ , సీనియర్ విభాగంలో విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 20వ తేది బుధవారం పాఠశాల సమావేశ మందిరంలో ప్రత్యేక సభ ఏర్పాటు చేసి విజేతలైన విద్యార్థులకు మండల అధికారుల చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి , ఉపాధ్యాయులు ఉన్నారు.



## ఓవెల్‌లో బిహేవియరల్ అండ్ గ్రూప్ కౌన్సిలింగ్ కార్యక్రమం

**నెల్లూరు,నవంబరు18 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్‌లోని ఓవెల్ జూనియర్ కళాశాలలో సోమవారం బిహేవియరల్ అండ్ గ్రూప్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ ఎం.రోశయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. యూ టీజింగ్,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవారి పట్ల పోలీసుశాఖ కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా కష్టపడి చదివి కళాశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకురావాలని కోరారు. ఓవెల్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్.వేణు మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో అధ్యాపకుల సహకారంతో నిరంతం విద్యార్థులను నిత్యం గమనిస్తూ ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకరించి విద్యార్థుల ప్రవర్తనను సమీక్షించుకోవాలన్నారు. అనంతరం సిఐ రోశయ్యను ఓవెల్ విద్యాసంస్థల సిఈఓ ప్రమీల, జిఎం మహదేవ్‌లు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఈడి బాలు, టీమ్‌లీడర్ సుధీర్‌బాబు, అడ్వైజర్ పెద్దన్న, ఎజిఎం గంగాధర్, ఎఎం విద్య, తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన కరెంటు ట్రూ ఆఫ్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలి

**గుడ్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు ట్రూ ఆఫ్ ఛార్జీలు 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వమే భరించాలని, సీపీఎం గుడ్లూరుఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నాడుగుడ్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నుండి, తహాశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని ప్రజలు నినదించారు. ర్యాలీ అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనేక హామీలు ఇచ్చాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు అమలు చేయకుండా, కార్పొరేట్ కనుసన్నల్లో ప్రభుత్వాలు నడవడం ఇది పేదల ప్రభుత్వకార్పొరేట్ల ప్రభుత్వాన్ని జీవి సూటిగా ప్రశ్నించారు. గుడ్లూరు మండలంలో గత వారం రోజుల నుంచి సీపీఎం పార్టీ ఇంటింటా ప్రజా సమస్యలపై ప్రచార ఛాంపియన్ నిర్వహించిందన్నారు. పలు సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం పలు సమస్యల పరిష్కారానికి స్థానిక తహశీల్దార్ లావణ్య, ఎంపీడీఓ వెంకటేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గుడ్లూరు ఏరియా కమిటీ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లిఖారుజన, వర్ధినేని సిద్దయ్య, పూసల పాలయ్య, దామా కృష్ణయ్య, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, కొప్పులు నారాయణ, సుంకర విజయలక్ష్మీ, పాలకీర్తి నాగేశ్వరరావు, దాసరి సీతారాం, చేవూరి రాజగోపాల్, కొమరగిరి నాగేశ్వరరావు, మహిళలు, పాలకుర్తి కోటమ్మ, పొట్లూరి కోటమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి, పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తాం

### పేద ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యత
### సర్వేపల్లి సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి

**ముత్తుకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. ముత్తుకూరు పిహెచ్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో రాజగోపాల్ రెడ్డి రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి ధైర్యం అందించారు. వైద్య సిబ్బందికి తగిన సలహాలు ఇచ్చి, రోగుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, వారికి కావాల్సిన మందులు అందించాలని ఆయన సూచించారు. అలాగే సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేదవారి ఆరోగ్యం పట్ల ప్రతిక్షణం మక్కువ చూపుతారనీ, ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని సిహెచ్సీలు, పిహెచ్సీలను అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందించారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ముత్తుకూరు పిహెచ్సీని సిహెచ్సీగా అప్గ్రేడ్ చేయడానికి కూడా ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ప్రతి శుక్రవారం తమ ఇళ్లలోని డ్రమ్ములో ఉన్న వాటర్ పారబోసి, వాటిని ఆరబెట్టి మళ్లీ నీటి నింపుకోవాలి, ఇలా చేస్తే మీరు ఆరోగ్యంగా ఉండి, దోమలు, ఇతర కీటకాల నుండి రక్షణ పొందవచ్చు అని సూచించారు. కృష్ణపట్నం గ్రామంలో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేసిన అవినీతిని బయటపెడుతామని, అవినీతి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం కృష్ణపట్నం పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని కంపెనీలతో మాట్లాడుతున్నామని, వారు చెల్లించాల్సిన పన్నులన్నీ చెల్లించే విధంగా చూసి ఆ డబ్బుతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపడతామని, మురికి కాలువలు బాగు చేసి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆయన ఈ కార్యక్రమంలో రోగులకు సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిని అభినందిస్తూ, ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదండరామయ్య, కర్ణం నాగరాజు, ఏడుకొండలు, ఇంజేపల్లి ఆదిశేషయ్య, తొండమునాటి శ్రీధరు, వావి వెంకట రమణయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరుస చోరీలే వృత్తిగా...

### రూరల్ పోలీసులకు చిక్కిన నిందితుడు.. - రూ. 3.73 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 18, ప్రభాతవార్త :** చెడు వ్యసనాలకు అలవాటు పడి అవసరాల కోసం దొంగ తనాలనే వృత్తిగా ఎంచుకున్నాడు. ఈ క్రమం లో 40 సార్లు జైలుకు వెళ్లి వచ్చిన అతనిలో ఎటువ ంటి మార్పు లేదు. జైలు నుండి వచ్చిన రెండేళ్లకే మరో దొంగతనం చేశాడు. చివరకు నెల్లూరు రూరల్ పోలీసులకు చిక్కాడు. ఈ సంఘట నకు సంబంధి ంచిన వివరాలను రూరల్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వేణు తెలియజేశారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. స్థానిక వనంతోపు ప్రాంతానికి చెందిన సూర్యనారాయణ రావు దొంగతనాలు వృత్తిగా చేసుకుని తరచూ చోరీలకు పాల్పడుతుండేవాడు. ఇటీవల నెల్లూరు రూరల్, చిన్న బజార్, కావలి తదితర ప్రాంతాల్లో జరిగిన చోరీలపై ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ వేణు తన సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పాత నేరస్తుడైన సూర్యనారాయణ రావు కదలికలపై నిఘా ఉంచిన సీఐ అతని సిబ్బంది సోమవారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి ఒక మోటార్ సైకిల్, మూడు ల్యాప్ టాప్ లు, ఒక గ్యాస్ సిలిండర్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ. 3.73 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడం ప్రతిభ చూపిన సీఐ వేణు, ఎస్సై లక్ష్మణరావు, ఏఎస్ఐ గిరిధర్ రావు, హెచ్‌సీలు గంగాధర్, పి ఆదినారాయణ, కానిస్టేబుళ్లు సతీష్, చిరంజీవి, మోహనకృష్ణలను డి.ఎస్.పి అభినందించారు.



## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం....

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 18, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జిదారుల నుండి 85 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, దీగిది డి.ఎస్.పి గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్బిసిఐలు డి వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



## హమ్మయ్య పంచాయతీ సమావేశం జరిగింది.

**వింజమూరు, నవంబర్18ప్రభాతవార్త:** వింజమూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్ , వార్డు సభ్యుల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో రెండు దపాలు పంచాయతీ సమావేశాలు వాయిదా వేశారు. సోమవారం సాధారణ సమావేశాన్ని నిర్వహించాలని ముందుగా సభ్యులకు సమాచారాన్ని అందజేశారు. అయినప్పటికీ తగినంతమంది సభ్యులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఒక దశలో సమావేశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించినప్పటికీ అనూహ్యరీతిలో ఒక నాయకుడి ఆదేశాల మేరకు 6మంది సభ్యులు హాజరు కావడంతో సర్పంచ్‌తో కలసి కోరం ఏర్పడడంతో సర్పంచ్ నల్లగొండ్ల సృజన అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. గత కొద్దిరోజులుగా పంచాయతీలో పెద్ద ఎత్తున నిధులు గోల్‌మాల్ అయ్యాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సమావేశం జరుగుతుందా లేదా అన్న మీమాంసలో ఉన్న క్రమంలో ఎట్టకేలకు పంచాయతీ సమావేశం జరగడంతో హమ్మయ్య పంచాయతీ సమావేశం జరిగిందని సర్పంచ్, వార్డు సభ్యులు ఊపరిపీల్చుకున్నారు. ఈసమావేశంలో సుమారు 50అజెండా అంశాలను ప్రవేశపెట్టి సభ్యుల ఆమోదం పొందారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతి రెడ్డితోనే యువతికి ఉద్యోగ కల్పన

**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 18, ప్రభాతవార్త :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో యువతి, యువకులకు జాబ్ మేళా కార్యక్రమం కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని టిడిపి నాయకులు కేతన్ రెడ్డి వెంకటరమణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఏడు గ్రామాలకు సంబంధించి యువత యువకులు పాల్గొన్నారు. త్వరలో వారికి ప్రశాంతి రెడ్డి దాతృత్వంతో నిరుద్యోగ యువతకి ఉద్యోగ కల్పన కల్పించడం జరుగుతుందన్నారు. ఐదు కంపెనీల సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ సమక్షంలో యువతి యువకుల సర్టిఫికెట్లను పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే సారథ్యంలో నిరుద్యోగుల అర్హత బట్టి ఉద్యోగ అవకాశాలు కచ్చితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు యువతి యువకులు నుండి వంద వినతి పత్రాలు స్వీకరించమన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ కంపెనీ డైరెక్టర్ పత్తిపాటి కార్తీ, మేనేజింగ్ డైరెక్టర్ గూడూరు హర్షరెడ్డి, వంశీకృష్ణారెడ్డి, భూలోకం విజయకుమార్, నక్క రమణయ్య, కోవూరు వెంకీ, అంబాటి విజయ్ కుమార్, షాహిర్ భాష తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

**ఉలవపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీలకు పర్యవేక్షకులుగా ప్రభుత్వ పాఠశాల ఫిజిక్స్ టీచర్ ఆర్వీ ఫణిరాజు వ్యవహరించారు. వారోత్సవాల్లో గెలుపొందిన విజేతలైన విద్యార్థులకు ముగింపు రోజు బహుమతులు పుర ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు.



## సోమిరెడ్డి ఆరు కోట్ల అవినీతికి స్కెచ్

### మాజీ మంత్రి కాకాని
### భాగస్వాములైన అధికారులు జైలుకే..

**నెల్లూరు రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి కాలువ పనుల్లో ఆరు కోట్ల రూపాయల అవినీతికి తెరలేపారని ఈ పనుల్లో భాగస్వాములైన అధికారులు ఎవర్ని వదిలిపెట్టె ప్రసక్తేలేదని అందరూ జైలుకి పోవాల్సిందే అని మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. నెల్లూరు డైకస్ రోడ్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెండర్లు గడువు నవంబర్ 11వ తేదీ వరకు ఉన్న టెండర్లు గడువు ఇక ముందే నీళ్లు ఎందుకు వదలాల్సివచ్చిందని ఆయన ప్రశ్నించారు. పూడిక పనులు పూర్తికాకుండానే ఎలాంటి పనులు చేయకుండానే నీళ్లు వదిలేశారని ఆ దృశ్యాలను ఆయన మీడియాకు చూపించారు. ఐ ఏ బి మీటింగ్లో ఇప్పటికే ఎన్నోసార్లు రైతు సంఘాలు ఇరిగేషన్ శాఖ అధికారులకు కాలువ మరమ్మత్తులు చేయకుండా నీళ్లు వదిలితే సాగుకు సరిగా నీళ్లు అందట్లేదని ఎన్నోసార్లు మొత్తుకున్నారని ఇవన్నీ పట్టించుకోని ప్రభుత్వం విడుదల చేసిన నిధులను మింగేందుకే ఇలా చేశారని ఆరోపించారు. టెండర్లకు ముందే పనులు ఎందుకు ప్రారంభించాల్సి వచ్చిందో అని పరిశీలనకు వెళ్లే మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి అవినీతిని దాచిపెట్టే ప్రయత్నం ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్నారని చెప్పారు. కాలువ పరిశీలనకు వెళ్ళిన రైతులపై దాడి చేయించడం దారుణం అన్నారు. టెండర్లు నవంబర్ 11 దాకా ఉన్న నవంబర్ 7వ తేదీ నీరు విడుదల చేశారని ప్రకటనలో మాత్రం 30 క్రుక్షెన్ 30 దోజర్లు వచ్చి పనిచేసినట్టుగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పడం రైతులకే ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. రైతులే అవి ఎక్కడ పని చేసాయో తెలియని అయోమయ స్థితిలో ఉన్నాయన్నారు. ఒకప్పుడు ఇరిగేషన్ లో అవినీతి జరుగుతుందని మాట్లాడిన సోమిరెడ్డి ఇప్పుడు రైతుల్ని అడ్డం పెట్టుకుని దోచుకు తింటున్నాడని చెప్పారు. వైఎస్ఆర్సిపి హయంలో ఎలాంటి అవినీతి జరగలేదని కానీ ఇప్పుడు మీ హయాంలో అవినీతి జరిగిందనడానికి రుజువు ఇదేనని అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అవినీతిపై మాట్లాడితే కేసులు పెడతాం అని పోలీసులు బెదిరించిన భయపడే ప్రసక్తే లేదని అన్నారు. తప్పుడు కేసులు పెట్టి జైలుకు తరలించిన జైల్లో ఉన్నన్ని రోజులే సోమిరెడ్డికి ఉపశమనం అని మళ్లీ బయటికి వస్తే సోమిరెడ్డి అవినీతి పై పోరాటం ఆగదని ఆయన తెలిపారు. ఇకనైనా అధికారులు ఇలాంటి అవినీతిని ప్రోత్సహిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## ఉండవల్లి శ్రీదేవికి శుభాకాంక్షలు

**కందుకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ మాదిగ వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా సోమవారం తాడేపల్లిలోని మాదిగ కార్పొరేషన్ కార్యాలయం నందు పదవి బాధ్యతలు చేపట్టిన తాటికొండ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎండవల్లి శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉండవల్లిని కలిసిన వారిలో ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ తదితరులు ఉన్నారు.



## సీఎం స్వానిధిబి, స్వాభిమాన్ బి కార్యక్రమంపై అవగాహన

**కందుకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** కందుకూరు పురపాలక సంఘం నందు సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం స్వానిధి బి స్వాభిమాన్ కార్యక్రమం నిర్వహించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం పట్టణంలోని వీధి వ్యాపారాలు చేసుకునే వారికి పలు రకాల శాఖల ద్వారా వీరికి అందించే ఫలాలు గురించి తెలియపరుచుటకు ఈ కార్యక్రమాన్ని ఒక డ్రైవ్ మోడ్లో ఒక నెల రోజులు పాటు నిర్వహిం చుటకు ఒక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో పీఎం జన్ ధన్ యోజన, వన్ నేషన్ వన్ రేషన్, మాతృవందన యోజన, జననీ సురక్ష, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, పిఎం శ్రమ యోగి మన్ దన్ యోజన, గురించి వీధి వ్యాపారస్తులకు వివరించడం జరిగింది.ఈ భీమాలో నమోదు కాని వారిని తప్పక చేయించుకోవాలని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే.అనూష, ఇండియన్ బ్యాంకు మేనేజర్ సుందర్‌రావు, సీఎంఎం మెప్మా సంపత్‌కుమార్, సీఓలు వీధి వ్యాపారులు హాజరయ్యారు.



## తన బిడ్డను కులంపేరుతో దూషించి కాళ్లచేతులతో కొట్టిపంపారయ్యా!

**కలిగిరి, నవంబర్18, ప్రభాతవార్త;** తాము వెనుబడిన కులంవాళ్లమని 10వరగతి చదువుతున్న తమ బిడ్డ చేవూరి అభిషేక్ నుఉపాధ్యాయులు కాళ్లా చేతులతో తన్ని గాయ పరియారని కలిగిరికి చెందిన చేవూరి శాంతి, ఆనంద్‌లు తెలిపారు.కలిగిరి జడ్పీ హైస్కూల్లో తనబిడ్డ 10వ తరగతి చదువున్నాడని చిల్రన్స్‌డే సందర్భంగా స్కూల్లో జరిగిన పాటల పోటీలలో తన బిడ్డను స్టేజీమీ పాడనీయలేదన్నారు. దానితో తెలియని తన బిడ్డ స్పీకర్ వైర్లు తీసినాడని ఆపాఠశాల ఉపాధ్యాయులు కులంపేరుతో దూషించి కాళ్లా చేతులతో కొట్టి తన బిడ్డను గాయాల పాలు చేసినాడన్నారు. విధ్యాబుద్దులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు పేదబిడ్డలపై ఇలా కాళ్లతో చేతులతో తన్నడం న్యాయమా అన్నారు. అంతటితో ఆగకుండా తనబిడ్డ ఇక చదువులకు పనికిరాడంటూ రాసి ఆస్కూలు ప్రధానోపాద్యాయులు టిసి ఇచ్చిపంపడం, మరొక ఉపాధ్యాయుడు చేతులు మెలవేసి టిసి టీసుకుంటున్నట్లు బలవంతంగా సంతకం చేయించి స్కూలు భయటకు తరమడం తమను కలసి వేసిందన్నారు. డబ్బులు లేని తాము తమ బిడ్డలు ప్రభుత్వ బడులన్నా చదువుకుంటారనుకుంటే ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం న్యాయమా అన్నారు. జరిగిన విషయం కడుపులో దాసుకోని బిడ్డచదువుకోసం రలా స్కూల్‌కు వెళ్లి తమ బిడ్డను చేర్చుకోండన్నా చీదరించుకొనడమే కాకుండా ఇలాంటి బడ్డలను ఎలాకంటారని తమను ఉపాధ్యాయులునించారని సోమవారం యవిచారణకు వచ్చిన విధ్యాశాఖ దిప్యూటీ డిఇఓ రఘురామయ్యకు బాదితులు మొరపెట్టుకున్నారు. తమ బిడ్డకు విధ్యా బిక్ష పెట్టమని వేడుకున్నారు.విషయం తెలుసుకున్న కులసంఘాలు పాఠవాలకు వచ్చి జరిగిన సంఘటపై చర్యలు తీసుకోవాలని సంభందిత ఉపాధ్యాయులపైకఠిన చర్యలు తీసుకోవడమే కాక విధ్యారిని ఇబ్బందులు పాలు చేసిన హెచ్‌యం, మరోఇద్దరి ఉపాధ్యాయులను వెంటనే విదులనుండి తొలగించాలని అధికారిని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యంఇఓ సురేష్‌టిడిపి నాయకులుబిజ్జం క్రిష్టారెడ్డి, సుబ్బారెడ్డి, కులసంఘాలనాయకులు బియస్పీ నాయకురాలు క్రాకుటూరి పుష్పాంజలి,బిజెపి నాయకులు కదిరి రంగారావు, యంఆర్‌పియస్‌నాయకులుతదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కార్తీక సోమవారం పూజలు

**కోవూరు, నవంబం18ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షిసమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాస మూడవ సోమవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ప్రాతఃకాలమునే స్వామివారికి అభిషేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు పాల్గొని కార్తీక దీపాలు వెలగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఉభయకర్తలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి, సుబ్బారావు స్వామి, శ్రీనివాసరావు స్వామి, భక్తులు ఉన్నారు.



**నేడు దామోదర కళ్యాణం** స్థానిక దేవస్థాన ప్రాంగణంలో కార్తీక మంగళవారం సందర్భంగా దామోదర కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి



**దుత్తలూరు, నవంబర్ 18,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి నేతలందరు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచెర్ల నారాయణరెడ్డి అన్నారు.సోమవారం స్థానిక మండల బిజెపి కార్యాలయంలో మండల కార్యశాల సభ్యత్వం నమోదు పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పులిచెర్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.మన రాష్ట్రానికి సైతం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం,సంక్షేమం కోసం నిధులను అందజేస్తుందన్నారు.బిజెపి సభ్యత్వం నమోదు కోసం ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో శక్తి కేంద్రం ఆధారంగా సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రములో బిజెపి మండల అధ్యక్షుడు చుండి హరిగోపాల్‌రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా మాజి ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు,తదితర నేతలు పాల్గొన్నారు.

## ల్యాంకో వృద్ధాశ్రమాన్ని సందర్శించిన శ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి





**సంగం నవంబర్ 18 ప్రభాతవార్త** సంగం మండలంలోని అమరపనా యుడు కండ్రిక గ్రామం లోని ల్యాంకో వృద్ధాశ్రమాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాంకో వృదా శ్రమం నిర్వాహకురాలు లగడపాటి రామలక్ష్మమ్మ నేతృత్వంలో అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమాంలో ఆంజనేయ స్వామి, శ్రీకృష్ణుడి విగ్రహాలకు చిన్న జీయర్‌స్వామి పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమాన్ని సందర్శించిన ఆయన స్వగ్రామంలో లగడపాటి రామలక్ష్మమ్మ వృద్ధాశ్రమం నిర్మించి సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని అన్నారు. ప్రతి ఒక్కరిలో భక్తి భావం, సేవాభావం పెరగాలని స్వామీజి సూచించారు. కార్తీకమాసంలో భక్తులు ఇండ్లలలో దీపాలు వెలిగించాలని అన్నారు. కార్యక్రమంలో బాణా శ్రీనివాసులురెడ్డి, ఆదిశేషారెడ్డి, మాలిపాటి పద్మావతి, భీమరెడ్డి వపన్, చరణ్‌కుమార్, సుమంత్‌రెడ్డి, చాంగటి శ్రీనివాసులు, వెంకటేశ్వర పురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారుల తీరుకు రైతుల నిరసన



**సీతారామపురం నవంబర్ 18 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని రెవిన్యూ అధికారులు తమ ఇష్టానుసారంగా లాభార్జనే ధ్యేయంగా వ్యవరిస్తున్నారని, అలాగే రికార్డులు మారుస్తున్నారని అంటు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్ధానిక తహసిల్దారు కార్యాలయం ఎదుట రైతులు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతు అధికార దర్పంతో అడంగల్ 1 బిలలో మార్పులు చేస్తు నెలకో రైతు పేరు వచ్చేలా చేస్తున్నా అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సీతారామపురం రెవిన్యూ పరిధిలో 37 సెంట్లు భూమిని వారసత్వంగా సాగు చేస్తు శేషయ్య అనే రైతు భూమిని నెలకోపేరు 1 బి అడంగల్‌లో కనిపిస్తుండడంతో అధికారుల తీరుకు నిదర్శనమని వారు విమర్శించారు. ఇలా రికార్డులు మార్పులు గుర్తించి తహసిల్దారుకు విన్నవించగా తనకు సంబంధం లేదంటు... తరువాత చూద్దాంలే అంటు సమాధానం ఇవ్వడం పలు అనుమానాలకు దారి తీస్తుంది .విఆర్ఒలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తు నెలకో పేరు వచ్చేలా రికార్డులను తారు మారు చేస్తున్నారని వారు ఆరోపించారు. అలాగే మండలంలో అనేక మంది విఆర్ఒలు ఇష్టానుసారంగా ఒకరి భూమిని ఒకరికి వచ్చే విధంగా రికార్డులు మార్పు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యాలయం అంతా విఆర్ఎల కను సన్నలలో నడుస్తుందని, వారు ఆడిందే ఆటగా, పాడితుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రైతన్నల గోడు పట్టించుకోవాలని అవినీతి అధికారుల పై చర్య తీసుకోవాలని రైతులు కోరారు.

## రేబాల సబ్‌స్టేషన్ పరిధిలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు సన్నాహాలు



**బుచ్చి నవంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం సబ్ డివిజన్ పరిధిలోని రేబాల సబ్‌స్టేషన్ నందు పెయిలర్ అయిన 5 ఎంఎ ట్రాన్స్‌పార్మర్ స్దానంలో నూతన పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఎపిఎస్‌పిడిసిఎల్ ఏడి సతీష్‌కుమార్ తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ మారుస్తున్నందువల్ల వినియోగదారులకు ఇబ్బంది కలుగకుండా బాంబేరోడ్డు ఫీడర్ మరియు రేబాల టౌన్ ఫీడర్ పరిధిలో గల వినియోగదారులకు బుచ్చిరెడ్డిపాళెం సబ్ స్టేషన్ నుండి టౌన్ 3 పీఁడర్ నుండి ప్రత్యామ్నయ విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో చిన్నచిన్న అంతరాయాలు కలిగినా ప్రజలు అర్దం చేసుకొని సహకరించాలని ఏడి కోరారు. రేబాల సబ్ స్టేషన్ పరిధిలో గల చెల్లాయ పాళెం ,నాగమాంబాపురం రైతులకు దామరమడుగు సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది రైతులు సహకరించాలని ఆయన కోరారు. రేబాలలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తి అయితే యధాతధంగా విద్యుత్ సరపరా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## మంత్రులను కలిసిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



కోవూరు నవంబర్ 18 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎంపికైన పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సోమవారం ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి విజయవాడలోని మంత్రుల చాంబర్‌లో వివిధ శాఖల కు చెందిన మంత్రులను పుష్పగుచ్చం శాలువాలులతో సత్కరించారు. మంత్రులు పొంగూరునారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, ఎండి ఫరూక్‌లను కలిసి తన ప్రమాణ స్వీకారానికి రావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు.

## గ్రీవెన్స్‌డే అర్జీదారులకు భోజనవసతి కల్పించిన మాలేపాటి సోదరులు



**కావలి, నవంబర్18 ప్రభాతవార్త** మండలకేంద్రమైన దగదర్తి గ్రీవెన్స్‌డేకు విచ్చేసిన అర్జీదారులకు, తెలుగుదేశంపార్టి కుటుంబసభ్యులకు సోమ వారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బా నా యుడు భోజనవసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్‌బోర్డు మాజీ డైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు, మాలేపాటి సుబ్బానాయుడులు కలిసి సమస్యల పరిష్కారంకోసం వచ్చిన అర్జీదారులను పేరుపేరునా పలకరించి అందరికి భోజనాలు అందచేశారు. దగదర్తి మండలప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎళ్లవేళలా మీకు అండగాఉంటామని హామీఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో అందరికి మంచి జరుగుతుందన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన సిద్దలయ్య కోన



**సైదాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురం సమీపంలో ఉన్న శ్రీసిద్ధలయ్య కోనలో వెలసి ఉన్న శ్రీ సిద్దేశ్వర ఆలయంలో 3వ కార్తీక సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. సిద్దలయ్య కోన లో వెలసి ఉన్న శ్రీ నవకోటి సిద్దేశ్వర, నవనాదుల సిద్దేశ్వర వారి ప్రియ శిష్యుడైన సారంగ దరుడుకు పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలను స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు రాపూరు సీఐ విజయకృష్ణ, ఎస్సై కాంతికుమార్ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## తాళ్లూరి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీమంత్రి ఆదాల



**కావలి, నవంబర్18 ప్రభాతవార్త** ఎపిస్టేట్ మార్క్‌ఫెడ్ మాజీడైరక్టర్ తాళ్లూరి రమణయ్యనాయుడు ఇటీవల కాలంచెందారు. ఈ విషయం తెలుసుకున్న నెలూరుపార్లమెంట్ నియోజకవర్గం వైసిపిపార్టీ పరిశీలకులు, మాజీమంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సోమవారం దగదర్తిలోని రమణయ్యనాయుడు నివాసానికి వెళ్లారు. తాళ్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులు దగదర్తిమండలం యంపిపి తాళ్లూరి ప్రసాద్‌నాయుడు, రవిప్రసాద్‌నాయుడులను పరామర్శించారు. ఆదాలవెంట విజయడైరి ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు జిల్లా మార్కెటింగ్‌కమిటి మాజీఛైర్మన్ వీరిచలపతి, మల్లుసుధాకర్‌రెడ్డి, స్వర వెంకయ్య, పాశంశ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహారావు, బెల్లంకొండ వెంకయ్య, అల్లాబక్ష, నాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాల పై ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ప్రదర్శన



**నెల్లూరు అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త** ప్రకృతి వైపరీత్యాల పట్ల సురక్షితంగా బయటపడేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తిక్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రకృతి వైపరీత్యాలైన వరదలు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్త చర్యల పై అధికారులకు ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు అవగాహన కల్పించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను ఎలా కాపాడాలనే అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ఎలా తీసుకెళ్లాలి, గుండె నొప్పి వచ్చినప్పుడు సి పి ఆర్ చికిత్స ఎలా చేయాలి వంటి అంశాలపై డెమో చేసి చూపించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ అనుకోకుండా సంభవించే విపత్తుల నుంచి బయటపడేందుకు అధికారులందరూ కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## గ్రామాల అభివృద్దే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లక్ష్యం : పేరం సుధాకర్ రెడ్డి



**వరికుంటపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లక్ష్యమని అందులో భాగంగానే ప్రతి గ్రామంలో లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల ను నిర్మాణాలు చేపడుతున్నారనీ తెలుగుదేశం పార్టీ యువనాయకులు పేరం సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గణేశ్వరాపురం గ్రామంలో సిమెంట్ రోడ్ల కు పంచాయతీ రాజ్ జెఈఈ రవీంద్రనాధ్ తో పేరం సుధాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టిడిపి యువనాయకుడు పేరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందని, ఇచ్చిన ప్రతి హామిని నేరవేరుసున్నారనీ కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలు పనులకు శ్రీకారం చుట్టి అభివృద్ధి చేస్తున్నాంన్నారు. నేతలు, వర్కు ఇన్‌స్పెక్టర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో కాకర్ల గళం

వింజమూరు, నవంబర్18ప్రభాతవార్త: ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉదయగిరి నియోజకవర్గం వెనుకబాటు తనాన్ని గురించి అనేక సమస్యలపై తన గళాన్ని విన్పిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు. గతంలో ఎమ్మె ల్యేలుగా అయిన ఏ ఎమ్మెల్యే కూడా కా కర్ల లాగా అసెంబ్లీలో చర్చించలేదన్నా రు. ఉదయగిరి సమస్యలపై అసెంబ్లీలో తనవాణి వినిపిస్తూ గడిచిన 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి వివక్షతకు గురైందని జిల్లాలోనే పేదరిక మైన వెనుకబడిన ప్రాంతమని , నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి సురేష్ అన్ని విధాల ఈప్రాంత సమస్యలను ముఖ్యమంత్రి సహచర మంత్రుల దృష్టికి తీసుకువెళ్ళి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నాడు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమా వేశంలో ఉదయగిరిలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని , జనరల్ సర్జన్, చిన్నపిల్లల డాక్టర్ ల కొరత ఉందని సభదృష్టికి తీసుకెళ్ళారు. ఉదయ గిరి, వింజమూరులను 50నుండి 100పడకలకు స్థాయి పెంచాలని కోరారు. జిల్లా కేంద్రం సుమార్ 150కిలోమీటర్ల దూరం ఉండడంతో ఈప్రాంతంలో ప్రజలు అనారోగ్యం బారిన పడితే అత్యవసర పరిస్థితుల్లో నెల్లూరులాంటి దూ రప్రాంతాలకు వెళ్ళలేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే ఉదయగిరి ఆసుపత్రిలో ఐసియు ను ఏర్పాటు చేసి సరిపడినంత మంది వైద్యులను నియమించాలని కోరారు.

## అర్ధరాత్రి రేషన్ బియ్యం పట్టుకున్న డీటీ

### - పోలీసు స్టేషన్‌కు తరలింపు - నూకలని తేల్చి వదిలేసిన వైనం

**లింగసముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని అధికారులకు సమాచారం రావడంతో పకడ్బందీగా మాటూ వేసి చాకచక్యంగా మినీలారీని అదుపులోకి తీసుకుని లింగసముద్రం పోలీసు స్టేషన్‌కు తరలించిన సంఘటన సోమవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో జరిగింది. కనిగిరి ప్రాంతం నుండి కావలికి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ చెంచురామయ్య రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. రేషన్ మాఫియా మధ్య జరుగుతున్న అంతర్గత విభేదాల కారణంగా అధికారుల మీద ఒత్తిడి తీసుకువచ్చి దాడులు చేయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చిన వెంటనే డీటీ చెంచురామయ్యకి ఉన్నత స్థాయిలో నుండి రాజకీయ ఒత్తిళ్లు రావడంతో గుట్టుచప్పుడు కాకుండా పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లిన మినీ వ్యాన్‌ను బయటకు పంపించారు. చర్యలు తీసుకోవాల్సి న అధికారులే రాజకీయ నాయకులకు తలొగ్గి అక్రమ రేషన్ బియ్యం తరలింపుకు సహకారం అందిస్తున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అర్ధరాత్రి అక్రమంగా వెళ్తున్న రేషన్ బియ్యాన్ని వదిలేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి స్టేషన్‌కి తీసుకెళ్లిన తర్వాత మినీ లారీని పంపించడంపై స్థానికంగా పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై కందుకూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ చెంచు రామయ్యను వివరణ కోరగా పట్టుకుంది వాస్తవమేనని, అయితే మినీలారీని స్టేషన్‌కు తీసుకెళ్లిలైట్ వెలుతురులో పరిశీ లించగా అవి నూకలని తేలడంతో మినీ లారీని పంపించడం జరిగిందని చెప్పారు.

## వీధిలైట్ల వెలుగుకు అంతరాయం లేకుండా చూడండి :కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 18, ప్రభాతవార్త:** నెల్లూరు నగరవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన వీధి లైట్లు సమయా నకూలంగా పనిచేసే విధంగా ప్రణాళికబద్దంగా విధులను నిర్వర్తించాలని విద్యుత్ శాఖ అధికారులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ .విజయ్ కుమార్, ఇతర సంబంధిత విభాగాల వారితో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యుత్ స్తంభం ఉన్న ప్రతి ప్రాంతంలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా, సమయానుకూలంగా వీధిలైట్ల నిర్వహణను పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, మరమ్మతులకు గురైన వాటి స్థానంలో నూతన దీపాలను అమర్చారని ఆదేశించారు. సాయంత్రం వేళ నుంచి తెల్లవారుజాము వరకు అన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా విద్యుత్ దీపాలు వెలిగేలా పటిష్టమైన చర్యలు తీసుకొని ప్రతినిత్యం సంబంధిత విభాగం సిబ్బంది, అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి దీపాలను అమర్చాలని కమిషనర్ ఆదేశించారు. విద్యుత్ స్తంభాలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలిగించేందుకు ముందస్తుగా(షెడ్యూల్)ను సంబంధిత శానిటేషన్ సెక్రటరీలకు సమాచారం అందించి వారి పర్యవేక్షణలో చెట్లను తొలగింపు కార్యక్రమం చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు కమిషనర్ సూచించారు. చెట్ల తొలగింపు షెడ్యూల్ కార్యక్రమాలను ఎనర్జీ సెక్రటరీలు. ఆరోగ్యశాఖ విభాగం సెక్రటరీలతో సమన్వయం చేసుకుని పూర్తిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ విజయ్ కుమార్ ,నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్. ఈ రామ్మోహన్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు ,ఏ. ఈ. లు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్‌చైతన్య శానిటేషన్ సైపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, ఆమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోమశిల ప్రాజెక్టు నుండి రాళ్లపాడు ప్రాజెక్టుకు 1.5 టీఎంసీ నీటిని విడుదల చేయాలి



**లింగసముద్రం, నవంబర్ 18, ప్రభాతవార్త** సోమశిల ప్రాజెక్టు నుండి రాళ్లపాడు ప్రాజెక్టుకు 1.5 టీఎంసీ నీటిని విడుదల చేసి రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ, రాళ్లపాడు ప్రాజెక్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం లింగసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి జి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాళ్లపాడు ప్రాజెక్టు కందుకూరు నియోజకవర్గంలో ఒక కీలకమైన ప్రాజెక్టు అని, 35 వేల సాగునీటికి 105 గ్రాములు తాగునీటికి ఉపయోగపడే ప్రాజెక్టు అని, కనీ ఇంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుని గత 20 సంవత్సరాల నుండి కరువు కాటకాలతో రైతులు కూలీలు అల్లాడుతుంటే పాలకవర్గాలు దీనిపై శ్రద్ధ తీసుకోకపోవడం సరైంది కాదని అన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టుకు 25 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి మరమ్మత్తుల చేసి రాళ్లపాడు రైతులను ఆదుకోవాలని కోరారు. ఖాళీగా ఉన్న సిబ్బంది 18 మందిని వెంటనే నియమించాలని, భవిష్యత్తులో చాపల వేలంపాట, అర్హులైన సొసైటీ వాళ్లకే ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయడీటీ శ్రీనివాసరావు, రాళ్లపాడు ప్రాజెక్టు జేఈ చంద్ర మౌళికి వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకులు కొట్టే వెంకయ్య, దా మా కృష్ణయ్య, పాలకీర్తినాగేశ్వరరావు, కొప్పోలు నారాయణ, సుంకర విజయలక్ష్మీ, లింగసముద్రం శాఖ కార్యదర్శి చప్పిడి కొండలరావు పాల్గొన్నారు.

## పట్టణ పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి



**కందుకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త** కందుకూరు పట్టణ పరిధిలో పేదలకు నివేశన స్థలాల కోసం సీపీఐ ఆధ్వర్యంలో పేదలు కార్మికులు సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పేదలు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు సహాయ కార్యదర్శి పి.బాలకోటయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలు పట్టణంలో రెండు సెంట్లు భూమి మంజూరు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోకూరి మాలకొండయ్య, సురేష్‌బాబులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మురళి, ఆనందమోహన్, నత్త రామారావు, బాలబ్రహ్మాచారి, కోటేశ్వరరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## బీద రవిచంద్రను సన్మానించిన సుప్రజ



**నెల్లూరు, నవంబర్18, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన మండల సభ్యులు, మాజీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్‌ను బుచ్చి నగర పంచాయ తీ చైర్మన్ మోర్ల సుప్రజ- మురళి దంపతులు సోమవారం నగరంలోని మాగుంట లేఅవుట్‌లోని రవిచంద్ర నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవి చంద్రని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు.

## జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంధాలయ వారోత్సవాలు



**ఉలవపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త** ఉలవపాడులోని జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గ్రంధాలయ వారోత్స వాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయం యొక్క ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ గారపాటి గోపి చంద్ ప్రకాష్, లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు హనుమంతరావు వివరించారు. అనంతరం అధ్యాపకులు జ్యోతి, రఫీ, గంగాభవానీ, సుభాషిణి, వెంకటేశ్వర్లు, మల్లిఖార్జునలు గ్రంధాలయాల విశిష్టతను గురించి తెలియజేశారు. విజ్ఞాన సముపార్జనకు గ్రంధాలయాలు దోహదపడతాయని అన్నారు. అనంతరం విద్యార్ధులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగ శిక్షణకు అర్హులైన వారు రిజిస్టర్ చేసుకోండి కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 18, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరి ధిలోని అన్ని ఉద్యానవనాల్లో ప్రజలకు ప్రతిరోజు యోగా ద్వారా శారీరక వ్యా యామాన్ని అందించేందుకు అర్హులైన శిక్షకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కమిషనర్ సూర్యతేజ ప్రకటించారు. కార్యక్రమంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కొని శారీరక శ్రమను వ్యాయామం ద్వారా కలిగించే విధంగా యోగా ప్రక్రియను నగరవ్యాప్తంగా ఉన్న అన్ని పార్కులలో అందుబాటులోకి తేనున్నామని తెలిపారు. ఆసక్తిగల యోగా శిక్షకులు రానున్న శనివారం లోపు నగరపాలక సంస్థ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకొని తమ పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులను ప్రభుత్వ యోగా శిక్షకుల ఆధ్వర్యంలో ఎంపిక చేసుకొని ప్రతి ఒక్క పార్కుకు ఒక యోగా శిక్షకుడిని నియమించి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు పార్కుకు విచ్చేసే సందర్శకులు, ప్రజలకు శిక్షణ అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు. దరఖాస్తుదారులు తమ వివరాలను నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ వాట్సప్ నెంబర్ 9494018118 కు పంపించాలని సూచించారు. అదే విధంగా పన్ను బకాయిదారులంతా బాధ్యతగా బకాయిలను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడవలసిందిగా కమిషనర్ కోరారు. నగరవ్యాప్తంగా పార్కులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రజల నుంచి వసూలు చేసిన మొత్తాలనే వెచ్చిస్తున్నా మని, ప్రజలంతా తమ ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 60వేలు విరాళం



**ఆత్మకూరు, నవంబర్18ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో ఇటీవల మృతిచెందిన 6మంది కుటుంబాలకు శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్, నిత్య అన్నదాత కంచిపరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10వేల రూపాయల వంతున మొత్తం 60వేల రూపాయలను విరాళంగా అందజేశారు. సంవత్సరంకు పైగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన వారి కర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత , శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వరరెడ్డి అందజేస్తున్న 10వేల రూపాయలు ఆర్ధికసహాయం ఆత్మకూరు పట్టణంలో కొనసాగుతోంది. 7వ వార్డులోని మెహతాజ్, 12వ వార్డులోని ఒంగోలు ఆనంద్‌బాబు, 16వ వార్డులోని చిలకపాటి చంద్రశేఖర్, 19వ వార్డులోని సోక జగదీష్, 22వ వార్డులోని సోమ పెంచల నర్సింహులు ఇటీవల మృతిచెందారు ఈ కుటుంబాలను ఆయన ప్రత్యక్షంగా పరామర్శించిఒక్కొక్కరికి 10వేల రూపాయలను అందజేశారు. ఆత్మకూరు పేద ప్రజల కష్టాలు తీర్చడానికి నేనున్నానంటూ అండగా నిలుస్తున్న గొప్ప వ్యక్తి కంచి పరమేశ్వరరెడ్డి అని పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బలిజసంఘం అధ్యక్షులు తోటనుపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 18 ప్రభాతవార్త** కావలిపట్టణ క్రిష్టియన్‌పేట మొదటిలైన్‌లో డాక్టర్ శివప్రసాద్ స్పెషాలిటివైద్యశాలలో చికిత్స పొందుతున్న కావలిని యోజకవర్గం బలిజసంఘం అధ్యక్షులు తోట వెంకటశేషయ్యను వైసిపికావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీఎమ్మెల్యే రామిరెడ్డిప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. సోమవారం వైసిపినేతలతో ఆయన వైద్యశాలకువెళ్లారు. అనారోగ్యకారణాలను అడిగి ప్రతాప్‌రెడ్డి తెలుసుకున్నారు. త్వరగాకోలుకుని రావాలని కోరారు. మాజీఎమ్మెల్యేవెంట వైసిపినేత చెన్ను ప్రసాదరెడ్డి, డాక్టర్ శివప్రసాద్, తదితరులుపాల్గొన్నారు.